# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 14 జనవరి 2024


## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ఖాజీపేట జనవరి 13, ప్రభాత వార్త**



మండల కేంద్రంలోని బి.కొత్తపల్లి పంచాయతి నందు కుమ్మరకొటాలు గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ వారి ఆర్ధిక సహకారంతో ఎర్పాటుచేసిన ఆర్.ఓ (మినరల్ వాటర్ ప్లాంటు) ప్యూరిఫైడు స్వచ్ఛమైన త్రాగునీటి ప్లాంటును శనివారం మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రారంబించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నాగి రెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి, ఎంపిపి అబూబకర్ సిద్ధిక్,సర్పంచ్ గంగిరెడ్డి సుబ్బమ్మ, వైసిపి జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి,పంచాయతి సెక్రటరి నరసింహరావు వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గోన్నారు.

## రూ.9లక్షలు విలువ గల ఎర్రచందనం స్వాధీనం

**పీలేరు, జనవరి 13 ప్రభాతవార్త**



డీఎఫ్ఓ సంచారదళ నిఘావిభాగం పీలేరు వారికి అందిన రహస్య సమాచారం మేరకు అన్నమయ్య జిల్లా సుండుపల్లె ప్రాంతం నుంచి తమిళనాడు రాష్ట్రానికి ఎర్ర చందనం అక్రమ రవాణా తరలిస్తున్నారని వచ్చిన రహస్య సమాచారం మేరకు కలకడ- గుర్రం కొండ మార్గమద్యంలో మంగళంపల్లె నాగిరెడ్డికుంట వద్ద అనుమానా స్పందంగా వస్తున్న వాహనాన్ని ఆపగా గమనించిన కారు డ్రైవరు దిగి పారిపోయాడు. ఏపీ29 బీడీ 0684 నెంబరు గల కారును పరిశీలించగా ఆ కారులో 6 ఎర్రచందనం దుంగలు ఉన్నాయి. వాటి బరువు 180కేజీలు ఉన్నాయని, కారు, ఎర్రచందనం విలువ రూ.9లక్షలు ఉంటుందని డీఎఫ్ఓ సుబ్బారెడ్డి తెలిపారు. ఈదాడిలో డీఎఫ్ఓ సుబ్బారెడ్డి, ఎఫ్ఆర్ఓ వెంకటరమణ, సిబ్బంది ప్రతాప్, ప్రభుతేజ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

### క్లైమాక్సుకు చేరిన

## రాజంపేట తెలుగుదేశం టిక్కెట్ వ్యవహారం



**హైదరాబాదులో ఆశావహుల మకాం**

**నేడో రేపో అభ్యర్థి ఖరారు?**

**జనసేన, టిడిపి సంక్రాంతి సంబరాలు**

**రాజంపేట అర్బన్, జనవరి 13 ప్రభాతవార్త**

రాజంపేట తెలుగుదేశంపార్టీ టిక్కెట్ వ్యవహారం క్లైమాక్సుకు చేరింది. అధినేత అపాయిమెంట్ కోసం ఆశీస్సుల కోసం తుదిదశలో కంటపడేందుకు ఆశావహులు హైదరాబాదులో మకాం వేశారు. మరికొంతమంది నియోజకవర్గం లోనే ఉంటూ వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ పార్టీ అధిష్టానం దృష్టిలో పడేందుకు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. నేడో రేపో అభ్యర్థి ఎంపికపై పార్టీ అధిష్టానం క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు వెలువడిన సంకేతాలతో నేతల పాట్లు అన్నీ ఇన్నీ కావు. సంక్రాంతి సంబరాలను అందుకు వేదికగా మలచుకుంటున్నారు. ముగ్గుల పోటీలు, ఉచితంగా సినిమాల ప్రదర్శన, అన్నా క్యాంటిన్ల ఏర్పాటు, బండలాగుడు పోటీలు తదితర కార్యక్రమాలతో ఎన్నికల వేడిని పెంచుతున్నారు. గత 2 రోజులుగా నియోజకవర్గ అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్ రాయులు హైదరాబాదులోనే మకాం వేశారు. అలాగే టిక్కెట్ ఆశిస్తున్న మరో నేత పోలి సుబ్బారెడ్డి కూడా 3 రోజులుగా అక్కడే ఉన్నారు. ఇటీవలే చంద్రబాబును కలిసి తిరిగి నియోజకవర్గానికి వచ్చిన పార్టీ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు నియోజకవర్గవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. ముగ్గుల పోటీలు, సంక్రాంతి సంబరాలను, క్రికెట్ టోర్నమెంట్‌లను నిర్వహిస్తున్నారు. మరోవైపు గంటా నరహరి శనివారమే రాజంపేటకు చేరుకుని ముమ్మరంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారు. మహిళలు ముగ్గులు వేసుకునేలా సామగ్రిని పెద్దఎత్తున పంపిణీ చేశారు. మరోవైపు పండుగ మూడు రోజులు రాజంపేట పట్టణంలోని సినిమా థియేటర్లలో ఉచితంగా సినిమాల ప్రదర్శన చేపట్టేందుకు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఇదిలా ఉండగా జనసేన పార్టీ టిక్కెట్ ఆశిస్తున్న శ్రీనివాసరాజు విస్తృతంగా సంక్రాంతి సంబరాలకు ప్రాధాన్యత ఇచ్చి, ముగ్గుల పోటీలు, క్రికెట్ టోర్నమెంట్లపై దృష్టి సారించారు. అతికారి దినేష్ కూడా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నారు. తెలుగుదేశంపార్టీ - జనసేన పొత్తులో భాగంగా రాజంపేట సీటు కేటాయిస్తారనే ఆశతో శ్రీనివాసరాజు పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్‌కళ్యాణ్‌లు హైదరాబాదులో శనివారం రాత్రి భేటీ అయిన నేపథ్యంలో పొత్తులో భాగంగా సీట్లపై క్లారిటీ రానుంది.

## కోట్ల ఆదాయం ఉన్నా... పరిశుభ్రత సున్నా

### ఇది కోడూరు పట్టణ పంచాయతీ తీరు



మూతలు లేని మురుగునీరు కాలవులు



రోడ్డు పక్కనే ఉన్న చెత్త కుప్పలు

**రైల్వేకోడూరు,అర్బన్,జనవరి12,ప్రభాతవార్త.**

నియోజకవర్గ కేంద్రమైన రైల్వే కోడూరు పట్టణ పంచాయితీ ఏటా కోట్ల ఆదాయాన్ని సంపాదిస్తున్నా,పరిశుభ్రతను చేయడంలో నీరు కారిపోతుంది.పట్టణ ప్రాంతం నియోజకవర్గంలోని పల్లెలు,పంచాయితీలకు నిదర్శంగా ఉండాలి అయితే కోట్ల ఆదాయాన్ని గుడిస్తున్న రైల్వే కోడూరు నియోజకవర్గం కేంద్రమైన గ్రామ పంచాయతీ ఎక్కడపడితే అక్కడ ప్రజలకు దురువాసన వెదజల్లుతూ మురుగు నీరు, చెత్తకుప్పలతో దర్శనమిస్తుంది. ఈ పంచాయతీలో పంచాయతీ సర్పంచ్ ఉన్నాడో లేదో తెలియదు.ఏటా వచ్చే కోట్లాది రూపాయల నిధులను బోగస్ బిల్లులను చేసుకుని మింగుతూ, అపరిశుభ్రత పట్ల పట్టించుకోలేదు.దీంతో పంచాయతీలోని పట్టణ ప్రాంతమంతా అపరిశుభ్రతకు ఆనవాలుగా ఉంది. కోడూరు పట్టణానికి ముందే ఇరుకైన వీధి రోడ్లు ఉన్నపట్టికీ వాటిపైన మూతలు లేక మురుగు నీరు ప్రవహిస్తె క్రిమి,కీటకాదుల వలన ప్రజలు పలు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇదంతా సర్పంచి చేయాల్సి వచ్చినా అతను గిరిజన కులానికి చెందిన వాడు కావడంతో అతన్ని దమ్మిగా పెట్టుకుని.ఉపసర్పంచే అన్ని నిధులను మింగుతున్నట్లు తెలుస్తుంది.సర్పంచికి సంతకాలు చేయడం తప్ప పంచాయతీలో ఎవరున్నారు,ఏమి జరుగుతుంది,ఎంత నిధులు వస్తున్నాయి అన్న సమాచారం కూడా ఆ పంచాయతీ సర్పంచ్‌కి తెలియనట్లు ఉంది.ప్రతి ఏటా తలసరి ఆదాయం కోటికి పైగా ఉంటే మరో కోటిన్నరపైగా ఏటా ఇళ్ల ప్లాన్లు, పైపులైన్లు, ఇతరత్రా టాక్సు పంచాయతీకి ఆదాయాన్ని ఇస్తున్నాయి. అయితే టోల్గేట్ దగ్గర నుంచి రైల్వే స్టేషన్ వరకు బ్యాంకులు. కళాశాలలు,ఖజానా కార్యాలయాలు,సినిమా థియేటర్లు,పెద్ద పెద్ద షాపులు ఉన్నపటికీ ఆ రోడ్డుకు సంబంధించి డ్రైనేజిల్లేవు. ఎప్పుడు చైసినా పట్టణంలో మురుగునీరు చెత్తకుప్పలే దర్శనమిస్తూ మారుమూల గ్రామీణ పల్లెల కంటే అద్వానంగా ఉన్నాయి. చినుకు పడితే డ్రైనేజీ కాలవల నీరుతో పాటు, వర్షపు నీరు కూడా రోడ్లపైకి చేరి ప్రజలు నడవడానికి కూడా వీలు లేకుండా పోతుంది.ఏటా వచ్చే కోట్ల ఆదాయాల్లో కేవలం రూ.10 లక్షలు ఖర్చుపెట్టినా పట్టణం ఎంతో అందంగా, సుందరంగా ఉండేది. ఈ నిధులు పట్ల సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదంటే పంచాయతీకి వచ్చే కోట్ల ఆదాయంలో వీరికి అందే వాటాలు ఎంతో రోడ్లమీద కనబడే అపరిశుభ్రతే చెబుతుంది.

## రా కదలిరా.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - తెదేపా ఇన్‌ఛార్జి కిశోర్‌కుమార్‌రెడ్డి

**కలికిరి, జనవరి 13, ప్రభాతవార్త**



పీలేరులో ఈనెల 24వ తేదీ తెదేపా జాతీయ అధ్య క్షుడు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరగనున్న రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపు నిచ్చారు. నగిరిపల్లెలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఆ సంద ర్భంగా కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాజంపేట పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు సంబంధించి రా కదలిరా కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని నియోజకవర్గాల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు మహిళా కార్యకర్తలు నల్లారి కుటుంబం అభిమానులు, అను బంధ సంఘం నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మండలాల్లోని పంచాయతీల వారీగా నాయకులు, కార్యకర్తలతో సమావేశమై వారితో చర్చించి వారికి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, టీడీపీ సీనియర్ నాయకులు కొటాల చల్లయ్య, వాసనూరి చిన్నరెడ్డయ్య, కె.సహదేవరెడ్డి, ఎం.ఆనందరెడ్డి, పీలేరు నియోజకవర్గం తెదేపా యువత అధ్యక్షులు మహేంద్రరెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి, సర్పంచులు ఎ.రెడ్డి రామ్, సైఫుల్లా, రెడ్డమ్మ, పీలేరు నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అగస్త్తీశ్వర్, రాజంపేట పార్లమెంటు టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోహన్, నాయకులు సుధాకర్‌రెడ్డి, సాబుద్దీన్, కంభం వెంకట రమణారెడ్డి, మైనార్టీ నాయకులు ముస్తఫా హాజరత్, మున్వర్ అలీ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.35లక్షలు నగదు స్వాధీనం

### - కేసు నమోదు



**ప్రొద్దుటూరు క్రైం, జనవరి 13, ప్రభాతవార్త**

రాబోవు ఎన్నికల సందర్భంగా శనివారం ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్ తమ సిబ్బందితో వాసు స్టూడియో జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి బ్యాగు పట్టుకొని అనుమానాస్పదంగా వస్తుండడంతో ఆపి తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న బ్యాగులో రూ.35లక్షలు ఉండడంతో అతన్ని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సదరు వ్యక్తి వద్ద ఉన్న నగదుకు ఎలాంటి రసీదులు లేకపోవడంతో పంచాయతీదారుల సమక్షంలో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు నగదును తదుపరి చర్యల నిమిత్తం తిరుపతి ఇన్‌కం ట్యాక్స్ అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. అనుమానాస్పద వ్యక్తిని గుర్తించి అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా పెద్దమొత్తంలో ఉన్న నగదును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ చూపిన ప్రొద్దుటూరు సీఐ శ్రీకాంత్, ఎస్సైలు మంజు నాథ్, హైమావతి, సిబ్బందిని అడిషనల్ ఎస్పీ ప్రేర్ణకుమార్ అభినందించారు.

## నిలకడ లేని మినుముల ధర

**దువ్వూరు, జనవరి 13, ప్రభాతవార్త:**



మండల పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన మినుము పంట ప్రస్తుతం దిగుబడి వస్తోంది. దిగుబడి అంతంత మాత్రమే ఉంది. అలాగే ధర కూడా నిలకడగా లేకపోవడంతో మినుము రైతులు నష్టపోతున్నారు. వివరా ల్లోకి వెళ్తే ఈ ఏడాది కేసీకి నీరు రాకపోవడంతో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. మండలంలో 6వేల ఎకరాల్లో మినుము సాగైందని గొట్టపు బావులు, కేసీ కింది సాగు చేశారు. కేసీ కింద మాత్రం పూర్తిగా దిగఉబడి తగ్గిందని రైతులు వాపోతున్నారు. పంట పూత, పిందె దశలో ఉన్నప్పుడు తుపాను రావడంతో పూర్తిగా తెగుళ్ల బారిన పడింది. ఎకరాకు కేవలం 2, 3 క్వింటాళ్లు అవుతున్నాయని కేసీ రైతులు వాపోతున్నారు. గొట్టపు బావుల కింద ఎకరాకు 5 క్వింటాళ్లు వస్తోంది. తుపాను ప్రభావంతో కేసీ ఆయకట్టు పరిధిలో దిగుబడి పూర్తిగా రాకఎపోవడం, వచ్చినా మిను ములు నాణ్యంగా లేకపోవడంతో ధర తగ్గించి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ధర జనవరి 1, 2 తేదీల్లో క్వింటా రూ.9500 ఉన్న ధర ప్రస్తుతం క్వింటా రూ.8200 ఉంది. కేవలం 10 రోజుల్లోనే రూ.1300 తగ్గిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటకు అధిక పెట్టుబడి పెట్టామని తెలిపారు. దిగుబడి తగ్గిపోవడంతో నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. మినుము ధర ఇంకా తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు తెలుపుతున్నారు. అయితే ధర తగ్గడంలో వ్యాపారుల సిండికేట్ ఉందని అనుమానాలున్నాయి. గుంటూరు, చెన్నై తదితర ప్రాంతాల్లో ధర తగ్గలేదని ఇక్కడ మాత్రం వ్యాపారులు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం వ్యాపారులపై నిఘా ఉంచి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా

## సరదాల...సంబరాల..పండగ సంక్రాంతి

### గ్రామాల్లో సంక్రాంతి శోభ ...- ముంగిళ్ళల్లో రంగవల్లులు..గొబ్బెమ్మలు ... పట్టణ..నగరాల నుంచి బంధుమిత్రుల రాక











**మదనపల్లె/ రాజంపేట జనవరి 13 ప్రభాతవార్త :**

తెలుగు...వెలుగులను విజజిమ్మే ...సంతోషాలు... సరాదాలు.. సంబరాలు పండగ సంక్రాంతి రానే వచ్చింది. ఈ సంబరాలు ప్రజల ఆనందోత్స వాలతో జరుపుకోబోతున్నారు. ఇళ్ల ముందు రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దెల ఆటలు, బుడబుక్కల భవిష్యవాణి, బావామరదళ్ళ ఆటలు, కొత్త అళ్ళుళ్ళ రాక, పిండి వంటలు ఘుమఘుమలు, చిన్నారుల గాలిపటాల సందడి సంక్రాంతి, ఇంటిలోకి కొత్త పంటలు, ధాన్యపు రాసులు, చెరుకులు, పిల్లలకు బోటికలు, వంటి వాటితో పండుగను మూడు రోజులు పాటు ఘనంగా, ఉత్సా హంగా, ఆనందోత్స వాలతో నిర్వహించుకుంటున్నారు. ఈ సంక్రాంతి పండుగను ప్రజలు మూడురోజులు పాటు వేడుకగా జరుపుకొంటారు. బోగితో పాటు కనుమ, సంక్రాంతి పండగ నిర్వహించుకొంటున్నారు. సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు సుదూర ప్రాంతాల్లోని నగర, పట్టణ, జిల్లా వాసులు స్వస్థలాకు చేరుకొన్నారు. దీంతో బస్సు లు, రైళ్ళు కిటకిటలాడుతున్నాయి. పల్లెలకు కొత్త కళ సంతరించుకున్నాయి. పెద్ద పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకొన్నారు. పిండి వంటలు తయారీ మొదలయ్యాయి. బోగి, సంక్రాంతి, కనుమలను సంప్రదాయ బద్దంగా జరుపుకుంటున్నారు.

గ్రామసీమలన్నీ ఈ మూడు రోజుల పండుగకు ముస్తాబు అయ్యాయి. ప్రతి ఇల్లు ఓ నందనవనమే. ఇంటిముంగిట రంగవల్లులు ముగ్గులు వేసేందుకు పడుచుల పోటీలు తమ నైపుణ్యానికి పదును పెడతారు. రంగు రంగుల కళాత్మక ముగ్గులను వేస్తారు. బోగిమంటలు పల్లెలో చీకటినే ప్రారదోలి వెలుగులు పంచుతూ ఇంటికి వచ్చే అతిథులతోను తెల్లవారుజామునే పూజలు చేసి కొత్త వస్త్రాలు ధరించి చలిమంటల వేడిలో వేడిని కాచుకుంటూ పడుచుల జోకుల మధ్య చల్లటి ఈదురు గాలుల మధ్య ఎంత చెప్పినా ఈ బోగిమంటల వెచ్చ దనాన్ని నిర్వచించలేము. బోగిమంటలు ప్రతి ఇంట ఓ అనిర్వచణీయమైన అను భూతిని ఇస్తాయి. బోగిమంటలు ఆరిపోకముందే బుడబుడక్కల జంగం దేవర్లు పల్లెను పలుకరిస్తారు.

ధర్మం చేయండి మహారాజా అంటూ డప్పులు వాయిస్తారు. మీ ఇల్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో నిండాలని పాటపాడుతూ దీవిస్తారు. జంగం దేవర్లు వెళ్లి వెళ్లకు ముందే గంగిరెద్దులు పల్లెకు స్వాగతం పలుకుతాయి. ప్రతి ఇంటి ముందు తన యజమాని చెప్పినట్లు ఏ ఇంటి ముందుకు వెళితే ఆ ఇంటికి పాదాభివందనం చేస్తూ మోకరిల్లి మెడలు తిప్పి తమ ప్రేమను, ఆశీర్వాదాన్ని ఇస్తాయి. గంగిరెద్దుల సంస్కృతి రాను రాను కనిపించే పరిస్థితి పోతోంది. అసలు పల్లెల్లో గోసంపద రోజు రోజుకు తగ్గిపోతోంది. సాంప్రదాయ వ్యవ సాయంలో కాడెద్దులు కనిపించే పరిస్థితి కనుమరుగవుతోంది. రైతు ఇంట ధాన్ యం కళకళాడుతోంది. ఆ ధాన్యమే సిరులు కురిపించే మహాలక్ష్మిగా రైతులు భావిస్తారు. ఇక కనుమ పండుగ పల్లెసీమల్లో కమ్మదనాన్ని పంచుతుంది. ఇంటింటా విందులు వినోదాలతో ఆనందాన్ని నింపుతోంది. మూడు రోజుల పాటు జరుగుతుంది కనుకే సంక్రాంతిని మహా పండుగ అంటారు.

**మూడురోజులు పండుగ :**

ఈ సంక్రాంతి ప్రధానంగా మూడు రోజుల పండుగ మొదటిరోజ బోగి. బోగి మంటలకు కారు బోగిపళ్ళకు విశేష ప్రాధాన్యత ఉంది. బోగి..పిల్లల పండుగ. పిల్లలకు బోగివళ్ల వేసి ఘనంగా జరుపుకొన్నారు. రేగిపళ్ళనే బోగిపళ్ళు అంటారు.

**సంక్రాంతి ముగ్గులు :**

నెల ప్రారంభమైతే చాలు వీధులన్నీ ముగ్గులతో దర్శనమిస్తాయి. సంక్రాంతిని పురస్కరించుకొని వేసే ముగ్గులు, సూర్యరథం, ఆదిత్యుడి గమనాన్ని చాటి చెపుతుంది. మండలంలో పలు చోట్ల సంక్రాంతి ముగు ంగలు పోటీలు నిర్వహిస్తున్నారు.

**డూడూ బసవన్న :**

ఎక్కడ చూసినా సంక్రాంతి పండుగకు హరిదాసులు, బోగిమంటలు, డూడూ బసవన్నలు, గంగిరెద్దెల ఆటను చూసి పిల్లల నుంచి పెద్దలు, ముసలి వారు సైతం అబ్బురపడి కాసులు కురిపించాల్సి ందే. సంక్రాంతి సమయంలో ఇంటి ముందు గంగిరెద్దె ఆడితే శుభం కలుగుతుందని నమ్మకం. నతనంగా వివాహమైన దంపతులు వివాహ వస్త్రాలు, బాసికాలు గంగిరెద్దులకు ఇస్తుంటారు.

**సరదాల...సంబరాల పండగ :**

సరదాల సంబరాల పండగ సంక్రాంతి, తెలుగువారి పండుగల్లో విశిష్టమైనది సంక్రాంతి. కొత్త ఆశలు ఎన్నో చిగురించే వేళ ఇది. కొత్త సంవత్స రంలోకి అడుగిన వెంటనే వచ్చే తొలి పర్వదినం సంక్రాంతి. జీవితానికి ఒక కొత్త కాంతి ని ప్రసాదించే పండగ ఇది. సంక్రాంతి అంటే కొత్త ధాన్యాలు, రంగవల్లులు, భోగిమంటలు, కళ్ళముందు కదలాడుతాయి. అందరికి ఇది పెద్ద పండుగే, అబ్బాయిలకు బోగి మంటల పండగ, కొత్త ఆల్లుళ్లకు కానుకలొచ్చే పండుగ, ఏ ఇంటికెళ్లినా హరిదాసులు, గంగిరెద్దుల వాళ్ళు, పగటివేసగాళ్ళతో ఊరంతా పండుగ సందడే..ఈ సరదాల సంబరాల సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి. ఈ సంక్రాంతిని సాంప్రదాయక రీతులను అనుసరించి ఘనంగా జరుపుకోవాలి.

పల్లెకు జనం పోటెత్తుతారు. ప్రతి పల్లెసీమ మూడు రోజులు కొత్త కాంతులతో సరికొత్త వినోదాలతో ప్రతిఇంటా సుఖసంతోషాలతో కళకళలాడుతోంది. అందుకే పల్లె పిలుస్తోంది... రా కదలిరా... అంటుంది. సంక్రాంతి అంటే అంతే మరి... మహిళలు సంప్రదాయ దుస్తులతో కునుమ పండుగరోజు జానపద గొబ్బెమ్మ పాటలు పల్లెకు పడచులతో అందాలనిస్తాయి. గొబ్బెమ్మ గ్రామోత్స వం గ్రామదేవత ఆశీస్సులుగా పురవీధులు పులకిస్తాయి. అందుకే సంక్రాంతి అంటే సంబరమే... ఎన్ని సినిమాలు వచ్చినా సంక్రాంతిపై పాటకు సంబరం అనే మాటలేనిదే జోరు కనిపించదు.. ఊపు కనిపించదు.

## తెదేపా తీర్థం పుచ్చుకున్న ప్రముఖ న్యాయవాది



**కలికిరి, జనవరి 13, ప్రభాతవార్త:**

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వాల్మీకిపురం కోర్టులో న్యాయవాదిగా సేవలు అందిస్తున్న ప్రముఖ న్యాయవాది జి.రమణ ఆయన సతీమణి స్వర్ణలతలు కిశోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ప్రముఖ న్యాయవాది రమణ వాల్మీకిపురం మండలం ముర్రేవాండ్లపల్లె గ్రామంలో సిద్దమ్మ, నారాయణల పెద్దకుమారుడు. ఆయన నెల్లూరు వీఆర్ లా కాలేజీలో లా కోర్సును పూర్తి చేసి 1998 నుంచి వాల్మీకిపురం జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్నాడు. అదే విధంగా బార్ అసోసియేషన్‌లో వివిధ పదవులు పొందాడు. ప్రస్తుతం వాల్మీకిపురం కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా సేవలు అందిస్తున్నాడు. వాల్మీకిపురం కోర్టు పరిధిలోని ఆర్థిక స్తోమత లేని పేదల తరుపున న్యాయవాదిగా కేసులు వాదించి వారికి సహాయంగా నిలుస్తున్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా న్యాయవాది రమణను సంప్రదిస్తే తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో తన వంతు సేవలు అందిస్తున్నాడు. తెదేపా రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజుల్లో తెదేపా విజయానికి అదే విధంగా పీలేరు నియోజకవర్గంలో తెదేపా అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి విజయానికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని తెదేపాలో చేరినట్లు తెలిపారు. ప్రముఖ న్యాయవాది తెదేపాలో చేరడం పట్ల వాల్మీకిపురం మండలంలో తెదేపాకు మరింత బలం పెరిగినట్లయింది. న్యాయవాది చేరికపట్ల పీలేరు నియోజకవర్గం బీసీ సంఘం నాయకులు సిద్దప్పతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## రామాపురం ఎస్సైగా బీఎల్ ప్రసాద్‌రెడ్డి బాధ్యతలు

**రామాపురం, జనవరి 13, ప్రభాతవార్త:**



రామాపురం ఎస్సైగా బీఎల్ ప్రసాద్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రాజంపేట టౌన్ ఎస్సైగా పని చేస్తూ బదిలీపై రామాపురం వచ్చాడు. రామాపురంలో ఎస్సైగా పని చేస్తూ బదిలీపై వెళ్లిన కొండారెడ్డి చాపాడు మండలానికి బదిలీ అయ్యారు. జిల్లాలో పలువురు ఎస్సైలను ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీసు అధికారులు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కాపాడతానన్నారు.

## బి.కొత్తకోట మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

– నగర పంచాయతీ కమిషనర్ మనోహర్

**బి.కొత్తకోట, జనవరి 13, ప్రభాతవార్త:**

బి.కొత్తకోట నగర పంచాయతీలోని ప్రజలతో పాటు మండలంలోని ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ మనోహర్ మరియు ఎంపీడీవో శంకరయ్యలు తెలిపారు. అదే విధంగా మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, మండలంలోని ప్రజలకు, వైకాపా కార్యకర్తలకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## స్వామిచెరువు వద్ద హెచ్చరిక బోర్డు

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు



**మదనపల్లె, జనవరి 13 ప్రభాతవార్త :**

మదనపల్లె రూరల్ మండలంలోని బసినికొండ గ్రామం సర్వేనెంబర్ 452లో స్వామిచెరువు భూమి కబ్జాకు గురైందని ఆరోపణలు రావడం జరిగింది. దీంతో రెవెన్యూ అధికారులు స్పందించి శనివారం తహశీల్దార్ మహబూబ్‌చాంద్ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సర్వేనెంబర్‌లో 2.42సెంటు ప్రభుత్వ భూమి ఉందని ఈ స్థలంలోకి ఎవరైనా ప్రవేశిస్తే ప్రభుత్వం తీసుకునే చర్యలకు శిక్షార్హులు అవుతారన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురైతే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో వీఆర్‌ఓలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు గంగగోపాల్ మృతి

**పులివెందుల టౌన్, జనవరి 13, ప్రభాతవార్త :**

కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు అంబటి గంగగోపాల్ శనివారం స్వర్గస్థులయ్యారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి జిల్లా వ్యాప్తంగా ఈయన ఎంతో కృషి చేశారు. ఆర్యవైశ్యుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు పొందారు. తన నివాసంలో గంగగోపాల్ మృతిచెందడం పట్ల పులివెందుల ఆర్యవైశ్య సంఘం సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు.

## యూటీఎఫ్ క్రికెట్ టోర్నమెంటు విజేతలు మున్నా టీం



**పీలేరు, జనవరి 13 ప్రభాతవార్త:**

యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో 20టీమ్‌లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్ మున్నా టీమ్ మ రియు కొత్తపేట టీం మధ్య ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈటోర్నమెంటులో మున్నా టీం ప్రథమ బహుమతి రూ.15116లు రన్నర్ టీమ్ కొత్తపేట టీంకు రూ.7116లు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈటోర్నమెంటును యూటీఎఫ్ నాయకులు టీచర్ సుధాకర్ దంపతులు నిర్వహించడం జరిగింది. ఈసమ ఈకార్యక్రమంలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ యువతను ప్రోత్సహించడంలో సామాజిక స్పృహ కలిగిన సంఘంగా యూటీఎఫ్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని యువత క్రీడల్లో రాణించి దేశ భవిష్యత్తుకు పాటుపడాలని కోరారు. ఈకార్యక్రమంలో యూటీఎప్ నాయకులు శివారెడ్డి, అక్రంబాషా, చంద్రశేఖర్ , సదాశివరెడ్డి, వెంకటరమణ, చెంగల్‌రాయులు, సుబ్రమణ్యం, కష్ణమూర్తి, పోతయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో గంగమ్మ చోరీ నిందితుడు అరెస్టు

**మదనపల్లెక్రైం, జనవరి 13 ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రముఖ ఆలయమైన కోర్టులో గంగమ్మ ఆలయంలో గత ఏడాది చోరీకి పాల్పడిన నిందితున్ని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఒకటవ పట్టణ ఎస్ఐ హరిహరప్రసాద్ అరెస్టు చేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అన్నమయ్య సర్కిల్‌లో ఎస్ఐ, పోలీస్‌సిబ్బంది వాహనల తనిఖీ నిర్వహిస్తుండగా పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయాలు బయటకు వచ్చాయి. గత ఏడాది గంగమ్మ గుడిలో చోరీ దొంగతనం నేరం అంగీకరించాడు. ఎల్లుట్ల భానుప్రకాష్ అలియాస్ ప్రకాష్ అతను స్వగ్రామం తంబళ్ళపల్లె. మదనపల్లెలోని దింతివీధిలో ఉంటున్నట్లు తెలిపాడు. నిందితున్ని నుంచి రూ.2వేలు, అమ్మవారి కళ్ళు, కుంకుమ భరిణలు, వైగరా వస్తువులు సుమారు 45గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం పరుచుకొని కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. కోర్టులో నిందితునికి 14రోజులు రిమాండ్ విధించారు. కేసుని చేదించిన ఎస్ఐ, సిబ్బందిని డిఎస్పి కేశప్ప, సిఐ వల్లీ అభినందించారు.

## కోడిపందాలు, జూదాలు ఆడితే చర్యలు

ఎస్ఐ చంద్రశేఖర్

**రామసముద్రం, జనవరి 13 ప్రభాతవార్త :**



మండలంలో జరిగే సంక్రాంతి పండుతను సాంప్రదాయపద్దతిలో భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని అన్నారు. ఎస్ఐ చంద్రశేఖర్ శనివారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో పేకాట, కోడిపందాలు ఆడరాదని సంక్రాంతి పండుగను ఇంటిలో పెద్దలు, బంధువులు సమక్షంలో సంక్రాంతి పండగను జరుపుకోవాలని ఎస్ఐ అన్నారు. అనుమానిత వ్యక్తులు మీకు తట్టస్థ పడితే పోలీసు వారికి సమాచారం అందివ్వాలని అన్నారు. ఎక్కడైనా మీ చుట్టుపక్క గ్రామాల్లో, కోడిపందెం, పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## కోడిపందేలు,పేకాటలపై ప్రత్యేకనిఘా

**పెద్దమండ్యం జనవరి 14**

మండలంలో సంక్రాంతి పండుగసందర్భంగా ఎక్కడైనా కోడిపందేలు పేకాటలపై ప్రత్యేనిఘా ఉంచినట్లు ఎస్ఐరామాంజనేయులు అన్నారు. జూదాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే పండుగలకు ఊరువెళ్ళువారు జాగ్రత్తగా ఇంటికి తాళాలువేసినది కనపడకుండా జాగ్రత్త వహించాలి,ఇంటిలోవిలువైనవస్తువులుఉంచరాదు. ఇంటిలోలైటువేసి ఉంచవలెను. గ్యాస్‌సిలిండర్ ఆఫ్‌చేయడం మరచిపోరాదు. నమ్మకమైనవ్యక్తి ఉంటే వాచ్‌మెన్‌గా పెట్టుకోవడం మంచిది. సిసికెమెరాలు అమర్చిసెల్లుకు అనుసందానంచేసుకోవడం మంచింది.రైల్లోవెళుతున్నప్పుడు బంగారు,నగదును జాగ్రత్తగా చూసుకోవాలని ఊరికివెళ్ళె సమయంలో పోలీసులకు తెలియచేయాలని ఎస్ఐతెలిపారు.

## రా.. కదలిరా.. కార్యక్రమానికి రండి తరలిరండి



**పీలేరు, జనవరి 13 ప్రభాతవార్త:**

వాల్మీకిపురంలో రా.. కదలిరా.. కార్యక్రమం విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున తరలిరావాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. వాల్మీకిపురం తెదేపా నాయకులు, కార్యకర్తలు అభిమాన సంఘాలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 24న పీలేరులో జరిగే రా.. కదలిరా... పేరుతో చంద్రబాబు చేపట్టిన కార్యక్రమానికి భారీగా తరలి వచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈనెల 5 నుంచి 29వ తేదీ వరకు 25 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో జరిగే రా.. కదలిరా... కార్యక్రమంతో రాష్ట్రంలో పెనుమార్పు మొదలైంది. వచ్చే ఎన్నికల్లో ఆరు కాలాలపాటు చెప్పుకొనేలా ఆరు గ్యారంటీలు అమలు చేసే చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మదనపల్లె ఇన్‌చార్జ్ నిస్సార్‌కు వెల్లువులా అభినందనలు



**మదనపల్లె, జనవరి 13 ప్రభాతవార్త :**

మదనపల్లె వైఎస్ఆర్ సిపి నియోకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్‌ను నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాలు, ఉద్యోగసంఘాల నాయకులు గత రెండు రోజులుగా ఆయనను కలుస్తు అభినందనలు తెలుపుతున్నారు. శనివారం నిస్సార్‌అహ్మద్ మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిల స్వగృహాలకు వెళ్ళి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సొసైటికాలనీలోని వైఎస్ఆర్ సిపి పార్టీ కార్యాలయంలో ఆయనను నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్ సిపికి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఆయనను అధిష్టానం ప్రకటించడంతో వెల్లువులా ప్రజలు, నాయకులు కలవడం జరుగుతోంది. ముఖ్యంగా మున్సిపాలిటి పరిదిలోని కౌన్సిలర్లు, గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నిస్సార్‌అహ్మద్‌ను కలిసి సంఘీభావం తెలుపుతున్నారు. ప్రధానంగా రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిల అనుచర వర్గం కలవడం జరుగుతోంది.

## క్యాబేజి ధరలు లేవు...ఖర్చు అధికం

ఉస్సూరుమంటున్న రైతన్న



**రామసముద్రం, జనవరి 13 ప్రభాతవార్త :**

మండలంలోని క్యాబేజీ పంటకు ధరలు లేక వేసిన రైతులకు ధరలు లేక వారంరోజులుగా తగ్గుముఖం పట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వారంక్రితం రూ.40ధరలు పలికేవి ఇప్పుడు కిలో రూ.10లు పలుకుతున్నాయి. దీంతో రైతులు దిగాలు చెందుతున్నారు. మండలంలోని కాప్పల్లె పంచాయితీలోని రామప్ప అనే రైతు క్యాబేజీపంటను రెండు ఎకరాల్లో సాగు చేశారు. ఎకరా సాగు చేయాలంటే రైతుకు రూ.70వేలు ఖర్చు వస్తాయని తెలిపారు. కావున క్యాబేజి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## గ్రామ సీమల అభివృద్ధికి అహర్నిశలు కృషి

మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి



**రాయచోటి,జనవరి 13, ప్రభాత వార్త :**

రాయచోటి నియోజకవర్గంలోని గ్రామ సీమ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం మాధవరం పంచాయతీలలో శనివారం రమేష్ కుమార్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులకు ఇవ్వకుండా ఇతర పథకాలకు మళ్లిస్తుందని, దీంతో గ్రామాల అభివృద్ధి కుంటు పడిందని ఆయన అన్నారు. గ్రామాలలో మౌళిక వసతులు కల్పించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, ముఖ్యంగా రాయచోటి నియోజకవర్గంలో తాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, కరెంటు, వీధి లైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం చాలా ఉందన్నారు. స్వతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అయినా గ్రామ సీమలు అభివృద్ధి చెందకపోవడం దారుణమన్నారు. అనంతరం ఉప్పరపల్లెలో ఇంటింటికి వెళ్లి అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని రమేష్‌కుమార్‌రెడ్డి ప్రజలను కోరారు. అనంతరం పుల్లగూర లక్షుమయ్య, దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి మాజీ మండలశాఖ అధ్యక్షుడు మృతి

**వీరబల్లి,జనవరి 13, ప్రభాత వార్త :**



మండలంలోని గుర్రప్పగారిపల్లెకు చెందిన టిడిపి మాజీ మండలశాఖ అధ్యక్షుడు ఆర్. కృష్ణంరాజు (70) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఈయన వీరబల్లిలో సాయిబాబా ఆలయాన్ని నిర్మించడమే కాకుండా రాజకీయాల్లో రాణిస్తుండేవారు. శనివారం ఉదయం అకస్మికంగా గుండెపోటు రావడంతో రాయచోటి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు పేర్కొన్నారు. ఈయన మృతి పట్ల మంచి నాయకున్ని కోల్పోయామంటూ టిడిపి నాయకులు పేర్కొన్నారు. కృష్ణంరాజు మృతి విషయం తెలుసుకున్న రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈయన మృతి టిడిపికి తీరని లోటు అన్నారు. ఆయనను చూడడానికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పార్థీవ దేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసిన కామిశెట్టి సుదాకర్

**పీలేరు, జనవరి 13 ప్రభాతవార్త:**



నియోజకవర్గానికి చెందిన కామిశెట్టి సుధాకర్ ఇటీవల జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొంటున్న నేపథ్యంలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో అధినేత పవన్‌కళ్యాణ్ గారితో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా అధినేత పవన్‌కళ్యాణ్ కామిశెట్టి సుధాకర్‌కి పార్టీ అభివద్ది కోసం ఇంటింటికి జనసేన పార్టీ, తెదేపా మేనిఫెస్టో ప్రజలకు తీసుకెళ్తూ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించేందుకు తమ వంతు కషిచేయాలని సూచించారు. అందరితో కలిసి జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలుపుకు కషిచేయాల్సిందిగా పవన్ కళ్యాణ్ సూచించారు. ఈసందర్భంగా ఈకార్యక్రమంలో మహేష్, రవి, మోహన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కామిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతం చేస్తూ జనసేన కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్తూ వచ్చే ఎన్నికల్లో తెదేపా జనసేన ఉమ్మడి అభ్యర్థి గెలుపుకోసం శక్తివంచన లేకుండా కషిచేస్తానని తెలియజేశారు. జనసేన పార్టీని ఇంటింటికి తీసుకెళ్లే విధంగా కార్యక్రమాలు చేపడతామని జనసేన పార్టీలో పనిచేస్తున్నటువంటి కామిశెట్టి సుధాకర్‌ను ఆయన అభినందించారు.

## ఘనంగా పీరయ్యస్వామి ఆరాధనోత్సవాలు

**చిన్నమండెం, జనవరి 13(ప్రభాతవార్త):**



మండలంలోని చిన్నర్సుపల్లె గ్రామం పీరయ్యమఠంలో 218 సంవత్సరాల క్రితం సజీవ సమాధి అయిన మహిమాన్వితుడు పీరయ్యస్వామి ఆరాధనోత్సవాలు సోమ, మంగళవారం రెండు రోజుల పాటు నాల్గవ పీఠాధిపతి నాగలింగమయ్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా సోమవారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు, పుష్ప అలంకరణ, అఖండ భజన, రాత్రి వీరబ్రహ్మేంద్రస్వామి జీవితచరిత్ర కార్యక్రమాలు జరుగును. మంగళవారం ఉదయం మౌలాలి జెండా ఊరేగింపు నిర్వహిస్తారు. రావి, వేప కలిసి ఉన్న చెట్టులో జెండాను ప్రతిష్టిస్తారు. పీరయ్యస్వామి మొదటి సారి హిందూ, ముస్లిం సోదరులు ఐక్యతగా నిదర్శనంగా ఈ జెండాను ప్రతిష్టించారు. అప్పటి నుండి వారి వారసులు ఆనాదిగా ఈ కార్యక్రమాన్ని భక్తితో నిర్వహిస్తున్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ ఆరాధనోత్సవాలకు భక్తులు తరలివచ్చి పీరయ్యస్వామిని దర్శించుకొని తరించాలని మఠాధిపతి వారసులు తెలిపారు.

## చేయూత మార్టును ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**పోరుమామిళ్ల, జనవరి13 (ప్రభాతవార్త ):**

పోరుమామిళ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ చేయూత మహిళామార్టును జిల్లా కలెక్టర్ విజయరామరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువగా అందించడంతో పాటు మార్టు ప్రారంభించిన మహిళలకు ఇద్దరికి సమన్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో ఈ మార్టు ప్రారంభించడం జరుగిందని, వారు పేర్కొన్నారు. బయటి మార్కెట్ రేట్ల కంటే తక్కువ ధరలకే అందించడమే ప్రకృతి మార్టు ప్రధాన ఉద్దేశ్యమని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి ,ఎమె ల్యే డాక్టర్ సుద, పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జునరెడ్డి, ఆర్డీవో ఆకుల వెంకటరమణ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రమణారెడ్డి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, తహశీల్దారు , డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.

## 15న మకరజ్యోతి దర్శనం

**పెండ్లిమర్రి, జనవరి 13, ప్రభాతవార్త:**

మండలంలోని పెండ్లిమర్రిలో గల శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్రాఅయ్యప్ప స్వామి గణపతి, మాలికా పురోత్తమ దేవి దేవస్థానం నందు ఈనెల 15వ తేదీ సాయంత్రం 6.45 గంటలకు మకర జ్యోతి దర్శనం ఉంటుందని ఆలయ అభివృద్ధి కమిటీ అయ్యప్ప భక్త బృందం ఒక ప్రకటనలో తెలిపారు. కావునా భక్తాదులందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. అలాగే అయ్యప్ప స్వామి వారిని ఆలయ ప్రాంగణంలో ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందన్నారు.

## కొనసాగుతున్న అంగాన్‌వాడీల సమ్మె




**దువ్వూరు, జనవరి 13, ప్రభాతవార్త:**

మండలంలోని 56 అంగన్‌వాడీ కేంద్రాలను మూసి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మె కొనసాగిస్తున్నారు. శనివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం అయినప్పటికి తహసీల్దారు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె కొనసాగించారు. 30 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వేతనాలు పెంచాలని యూనియన్ నాయకులు తెలిపారు. ఇప్పటికైనా తమ డిమాండ్లు ఆమోదించి ప్రభుత్వం జీవోలు విడుదల చేయాలని వారు తెలిపారు.

## ఆర్థిక పరిస్థితిని ముంచిన ముఖ్యమంత్రి జగన్

కస్తూరి విశ్వనాథ్‌నాయుడు



**రైల్వేకోడూరు రూరల్, జనవరి 13 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాతాల లోకానికి తొక్కాడని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథ్‌నాయుడు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై 43 వేల కోట్లు అక్రమ సంపాదనపై 38 కేసులు నమోదు అయ్యాయని అన్నారు. సిబిఐ, ఇడిలు ఛార్జిషీట్లు నమోదు చేశాయని అన్నారు. అత్యధికంగా 3500 వాయిదాలు తీసుకుని దేశంలోనే రికార్డు సృష్టించారని అన్నారు. నేరం చేయకపోతే, శిక్ష పడుతుందనే భయం లేకపోతే కోర్టు విచారణలకు హాజరై తుది తీర్పు పొందవచ్చునని ప్రశ్నిస్తున్నారు. అంతేగాకుండా 16 నెలలు జైలులోనే ఉన్నారని, అదేవిధంగా జగన్‌రెడ్డి కుటుంబ ఆస్తులు కూడా జప్తు చేయబడ్డాయని, అందుకు జగన్‌మోహన్‌రెడ్డికి శ్రీకృష్ణ జన్మస్థానం తప్పదని కస్తూరి జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరె సుధాకర్‌నాయుడు, ఉలిమెల రమేష్, కాకర్ల చంద్రశేఖర్, తుంగా నవీన్‌కుమార్, శేఖర్, మణి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రికెట్ విజేత ఎన్.ఓబాయపల్లె

**చాపాడు, జనవరి 13, ప్రభాతవార్త**

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో భాగంగా మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో గత నాలుగు రోజుల నుండి వివిధ గ్రామాల యువ క్రీడాకారులు క్రికెట్ పోటీలతో పాటు పలు రకాల క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రికెట్ క్రీడారంగానికి సంబంధించి శనివారం జరిగిన తుది పోరులో వి.రాజుపాళెం క్రికెట్ జట్టుపై ఎన్.ఓబాయపల్లె క్రికెట్ టీం విజయం సాధించి మండల స్థాయి క్రీడా పోటీలలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎన్.ఓబాయపల్లె పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పోసుకొని యువతి ఆత్మహత్యాయత్నం

**ములకలచెరువు, జనవరి 13 ప్రభాతవార్త :**



పిటిఎంకు చెందిన యువతి శనివారం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటు చేసుకొంది. కుటుంబీకులు పిటిఎం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలావున్నాయి. పిటిఎంకు చెందిన చాంద్‌బాష కుమార్తె బి.కొత్తకటలో డిగ్రీ చదువుతోందని తెలిపారు. ఇటీవల జరిగిన పరీక్షలు సరిగ్గా రాయలేదని ఇంట్లో కుమిలిపోయేదన్నారు. శనివారం ఉదయం ద్విచక్రవాహనం కోసం తెచ్చిన పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొందన్నారు. కుటుంబీకులు గమనించి 108కు సమాచారం అందించి బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగుళూరుకు తరలించినట్లుతెలిపారు.

## ఆటో బోల్తా - వ్యక్తి మృతి

**పులివెందుల, జనవరి 13, ప్రభాతవార్త :**

పులివెందుల పట్టణంలోని మెడికల్ కళాశాల సమీపంలో శనివారంరాత్రి ఆటో బోల్తా పడిన సంఘటనలో గురకల పుల్లయ్య (62) అనే వ్యక్తి మృతిచెందగా అన్వర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. వేముల మండలం పెండ్లూరు గ్రామానికి చెందిన గురకల పుల్లయ్య గత కొన్ని సంవత్సరాలుగా పట్టణ సమీపంలోని రైడ్స్ డైరెక్టరు త్యాగరాజు తోటలో కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ వస్తున్నాడు. ఇతనికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. నేడు తోటలో క్రిమిసంహారక మందులు పిచికారి చేయాల్సి ఉండగా మందుల కోసం పులివెందులకు వచ్చి కొనుగోలు చేసి ఆటోలో తీసుకువెళ్తుండగా మెడికల్ కాలేజి సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అదే ఆటోలో ప్రయాణిస్తున్న అన్వర్‌కు గాయాలు కాగా, పుల్లయ్య మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం, చికిత్స కోసం అన్వర్‌ను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బంకులోకి చొచ్చుకుపోయిన కారు

**చిన్నమండెం, జనవరి 13(ప్రభాతవార్త):**



మండలంలోని కేశాపురం గ్రామం గుట్టమోటు ఆంజనేయస్వామి గుడి వద్ద రాయచోటి–మదనపల్లె ప్రధాన రహదారిలో శనివారం ఉదయం బొంకులోకి కారు వేగంగా వచ్చి చొచ్చుఉకుపోయిన సంఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో బంకులో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. వివరాలలోకి వెళ్లితే.. గుడిలో పనిచేసే పూజారి పాపయ్య అక్కడ బంకులో దుకాణం నిర్వహిస్తున్నాడు. ఉదయం బంకు తెరిచి గుడిలో దీపం వెలిగించడానికి వెళ్లిన సమయంలో బెంగళూరు నుండి దువ్వూరుకు వెళ్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి భానుప్రకాష్‌రెడ్డి వెళ్తున్న కారు అదుపు తప్పి దుకాణంలోకి చొచ్చుకుపోయింది. ఈ సంఘటనలో కారులో ఉన్న వ్యక్తికి కాలు విరిగినట్లు సమాచారం. దుకాణదారునికి దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లింది. గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి సమాచారం అందాల్సి ఉంది.

## శ్రీలక్ష్మీ నరసింహా స్వామికి పూజలు

గోపవరం,జనవరి,13 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి పుష్య మాసం మొదటి శని వారం భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు. పలు రకాలైన పూల మాలలతో చేసిన స్వామి అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు. ఆలయ పూజారి పెంచలయ్య అందించే సేవల పట్ల ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు.స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేసారు. దాతల ఆర్ధిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది,గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## రెవిన్యూ వెల్ఫేర్ ఫీలింగ్ స్టేషను ప్రారంబించిన కలెక్టర్ విజయరామరాజు



గోపవరం,జనవరి,13 ప్రభాతవార్త;

మండలంలోని బద్వేలు నెల్లూరు ప్రధాన రహదారిలో ఉన్న సెంచూరిన్ పరిశ్రమకు ప్రక్కనే రెవిన్యూ వారు ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును శనివారం జిల్లా కల్టెర్ విజయరామరాజు ప్రారంబించారు.ఈ రెవిన్యూ వెల్ఫేర్ ఫీలింగ్ స్టేషను ఏర్పాటు చేయడం పట్లా సమీప గ్రామాలకు చెందిన ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తోన్నారు.అదే విదంగా అందుబాటులో అనుకూలంగా ఉన్న స్దలంలో పెట్రోల్ బంకు ఏర్పాటు కావడం పట్లా వాహణదారులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తోన్నారు.కార్యక్రమంలో జేసి గణేష్,ఆర్డీఓ ఆకుల వెంకటరమణ,తాహాశీల్దారు దామోదర్‌రెడ్డి,ఆర్‌ఐ అమర్‌నాద్‌రెడ్డి,సతీష్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. రూ.కోటి 50 లక్షలతో ఇక్కడ పెట్రోల్ బంకును ఏర్పాటు చేసామని సంబందిత అదికారి దనూష్ తెలిపారు.

## మహిళలకు శిల్పారామంలో ముగ్గుల పోటీలు



కడప కార్పొరేషన్, జనవరి 13, ప్రభాతవార్త:

మహిళా మూర్తులకు రంగవల్లి పోటీలను నిర్వహించడం సాంప్రదాయంగా వస్తున్న విషయమే అని శిల్పారామం పర్యవేక్షణ అధికారులు మునిరాజు, శివప్రసాద్‌రెడ్డిలు పేర్కొన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని శనివారం కడప శిల్పారామంలో రంగవల్లి పోటీలు ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొని తమ ప్రతిభను చాటారు. పోటీలలో 52 మంది మహిళలు పాల్గొనగా అందులో ప్రథమ బహుమతి కల్పన, ద్వితీయ బహుమతి సుమలత, తృతీయ బహుమతి అరుణకుమారిలకు అందజేశారు. కన్సోలేషన్ బహుమతులు కూడా అందించారు. ఈ ముగ్గుల పోటీలకు ముడియం హేమలత, సోమపల్లి తనూజాలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

మదనపల్లె డిఎస్‌పి కేశప్ప

మదనపల్లె, జనవరి 13 ప్రభాతవార్త :



సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ హిందువులు సాంప్రదాయ పద్దతిగా మూడు రోజులు పాటు జరుపుకునే సంక్రాంతి పండగను సంతోషాల పండగలా సంబరాలతో శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. జూదాలు,కోడిపందాలు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందతన్నారు. అక్రమంగా సారా, కర్నాటక మద్యాన్ని విక్రయించినా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. మదనపల్లె సబ్‌డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీస్‌శాఖ పనిచేయడం జరుగుతుందన్నారు.

## సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ



ములకలచెరువు, జనవరి 13 ప్రభాతవార్త :

ములకలచెరువు సర్కిల్ కార్యాలయాన్ని శనివారం జిల్లా ఎస్‌పి క్రిష్ణారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ములకలచెరువు సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐల తో సమీక్ష నిర్వహించి నేరాలు నియంత్రణకు చేపట్టాల్సిన పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సంక్రాంతి పండగ సందర్భంగా కోడిపందెం, పేకాట, నిర్వహిస్తే దాడులు నిర్వహించి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు అతిగా మద్యం సేవించి ప్రమాదాల బారిన పడొద్దని సూచించారు. ఈ సమావేశంలో సిఐ తమ్మిశెట్టి మదు, ఎస్‌ఐలు గాయత్రి, రవీంద్రబాబు, లోకేష్ రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 25 కుటుంబాలు తెదేపాలో చేరిక

జమ్మలమడుగు, జనవరి 13, ప్రభాతవార్త:



జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి మండలంలోని ఉలవపల్లె, కొత్తపల్లె గ్రామాల్లో శనివారం పర్యటించారు. ముందుగా ఆయన రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామిని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో సుబ్బరామిరెడ్డి మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి సమక్షంలో ఉలవపల్లె, కొత్తపల్లె గ్రామాలకు చెందిన 25 కుటుంబాలు తెదేపాలో చేరడంతో వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు సైనికులుగా పని చేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి, వేయించి తనను ఎమ్మెల్యేగా, చంద్రబాబునాయుడును సీఎంగా గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్రం, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు మరియు అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై సజ్జల బెదిరింపులు గర్హనీయం

వేంపల్లె, జనవరి 13, ప్రభాతవార్త ః



ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పదు, తెగేదాకా లాగొద్దు అని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి అంగన్వాడీలపై బెదిరింపులకు దిగడం గర్హనీయమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం, ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమన్నారు. అలాగే జూలై మాసంలో గౌరవవేతనం ఎంతో కొంత పెంచుతామని సజ్జల వ్యాఖ్యలు హాస్యాస్పదం అన్నారు. అంగన్వాడీల డిమాండ్లు సహేతుకమని, వీరి సమ్మెకు కాంగ్రెస్ మద్దతు ఇస్తోందన్నారు. బేషజాలకు పోకుండా వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తులసిరెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడమే సీఎం లక్ష్యం

వేంపల్లె, జనవరి 13, ప్రభాతవార్త ః



ప్రతిభగల క్రీడాకారులను అన్నివిధాలా ప్రోత్సహించడమే సీఎం వైఎస్ జగన్ వెూహన్ రెడ్డి లక్ష్యమని వేంపల్లె సర్పంచి ఆర్.శ్రీనివాసులు అన్నారు. ఆడుదాం ఆంధ్రాలో భాగంగా వేంపల్లె మండలంలో జరుగుతున్న ఫైనల్‌మ్యాచ్‌కు ముఖ్య అతిథులుగా వేంపల్లె సర్పంచి శ్రీనివాసులు, ఎంపీపీ గాయత్రిలు విచ్చేశారు. కత్తులూరు, వేంపల్లె 7వ సచివాలయానికి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వేంపల్లె ఏడవ సచివాలయం టీం గెలుపొందారు. ఫైనల్‌కు చేరిన ఇరు జట్లకు ఆయన సొంత డబ్బులతో ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివిజా సంపతి, ఎంపీటీసీలు మణిగోపాల్‌రెడ్డి, భారతి, వైఎస్ఆర్‌సీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి కాశిరెడ్డి ఆదినారాయణరెడ్డి, వార్డు మెంబరు అబ్దుల్ షుకూర్, వేంపల్లె ఈవో సుబ్బారెడ్డి, పీఈటీ రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## గండి దేవస్థాన ఛైర్మన్‌గా కావలి క్రిష్ణతేజ

వేంపల్లె, జనవరి 13, ప్రభాతవార్త ః



గండి వీరాంజనేయస్వామి దేవస్థాన పాలక మండలి ఛైర్మన్‌గా కావలి క్రిష్ణతేజ నియమితులయ్యారు. ఈ మేరకు ఛైర్మన్, పాలకమండలి సభ్యులు నూతన ప్రమాణ స్వీకారోత్సవం ఈనెల 20వ తేదీన వైభవంగా నిర్వహించనున్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా గండి దేవస్థాన అభివృద్ధికి కృషిచేస్తామని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో సురభి నాటకాలు

– కళలను ఖండాంతరాలకు వ్యాప్తి చేసింది సురభినే

పులివెందుల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త ః



ఆధునికతను అందిపుచ్చుకుని వివిధ రంగాలలో అన్నితరాలు రాణిస్తున్నప్పటికీ కళలను నమ్ముకుని తరతరాలుగా జీవనం సాగిస్తూ కళను వివిధ ప్రాంతాలకు వ్యాప్తి చేసింది సురభి సంస్థ అని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక రాణితోపు వద్ద సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పులివెందుల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సురభి నాటకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ప్రదర్శనలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డిలు సురభి స్థాపన, వాటి అభివృద్ధి గురించి వివరించారు. కడపజిల్లా చక్రాయపేటలో సురభి సంస్థ పుట్టడం, ఈ కళ ఖండాంతరాలకు అందించి ఆనందాన్ని పెంపొందించినది సురభి నాటకమే అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు కోడిరమణ, పార్నపల్లె కిషోర్, లక్ష్మిభార్గవి, లక్ష్మిప్రసన్న, రంగనాయకులు, కోఆప్షన్ మెంబరు చంద్రమౌలి, సోఫాల వీరా, నూర్‌బాషా కార్పొరేషన్ ఛైర్మన్ ఒతూరు రసూల్, వాల్మీకి సంఘం డైరెక్టరు నారాయణ స్వామి, వైకాపా నాయకులు చంద్రమౌలి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై ప్రొఫెషనల్ వింగ్ ప్రత్యేక దృష్టి పెట్టాలి

– ప్రొఫెసనల్ వింగ్ సమావేశంలో టిడిపి నేతలు



రాయచోటి,జనవరి 13, ప్రభాత వార్త :

స్థానికంగా నెలకొన్న, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ప్రత్యేక దృష్టి సారించాలని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, పార్లమెంట్ సీనియర్ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం, రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రమేష్‌కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని రాజు స్కూల్ నందు తెలుగు ప్రొఫెషనల్ వింగ్ సభ్యులతో కలిసి నిర్వహించిన టౌన్‌హాల్ మీటింగ్ విత్ లీడర్స్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ వ్యవస్థాపకులు దివంగత ఎన్‌టిఆర్, మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు సమావేశంలో మాట్లాడుతూ పార్టీ విధి విధానాలను అధినేత చంద్రబాబు సిద్ధాంతాలను స్థానికంగా తీసుకెళ్లాలంటే ప్రొఫెషనల్ వింగ్ సభ్యులు మరింత కష్టపడాల్సిన అవసరం వుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో స్థానికులతో సంబంధాలు పెంచుకొని ప్రభుత్వ అరాచకాలను, వైఫల్యాలను తెలియజేయాలన్నారు. వ్యవస్థలన్నీ ఈ ప్రభుత్వ హయాంలో జగన్ నాశనం చేశారన్నారు. ఉపాధి లేక విద్యావంతులు, ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఫైళ్ల చేత పట్టుకొని తిరగాల్సిన పరిస్థితి ఎదురైందని అన్నారు. చంద్రబాబు సారథ్యంలో మళ్లీ మన రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని, అన్ని రంగాలకు మేలు జరుగుతుందని అన్నారు. అనంతరం పల్లె పిలుస్తోంది రా... కదలిరా పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్‌రాజు, సర్పంచ్ నాగార్జునాచారి, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు దేరంగుల కుమార్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులురెడ్డి, రాజంపేట, రాయచోటి, తంబళ్ళపల్లె ప్రొఫెషనల్ వింగ్ అసెంబ్లీ అధ్యక్షులు రామ్మోహన్, హరి యాదవ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ముగిసిన వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర

చిన్నమండెం, జనవరి 13(ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా గ్రామాల వారీగా జరుగుతున్న వీక్షిత్ భారత్‌సంకల్పయాత్ర సభలు శనివారం వండాడి సభతో ముగిశాయి. ఈ సందర్భంగా పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా మంజూరైన లబ్దిదారులకు బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్, ఎంపీడీఓ దివ్య, సర్పంచ్ ముసల్‌రెడ్డి చేతుల మీదుగా గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలపడానికి వీక్షిత్ భారత్‌సంకల్పయాత్ర ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 17 రకాల పథకాలు గురించి ప్రజలకు వివరించారు. అలాగే డ్రోన్ ద్వారా పొలాలకు మందులు పిచికారీ చేసే విధానాన్ని డెమో ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్య, వ్యవసాయ అధికారి గీత, ఈఓపీఆర్‌డీ పవన్‌కుమార్, జమీలాబేగం, ఏపీఓ మాధవి, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శులు, మండల బీజేపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, అన్నిశాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

– విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి చేయూత

గాలివీడు, జనవరి 1(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు దశాబ్దాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శనివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యనభ్యసించిన పాఠశాలను, గురువులను మరవకుండా మధుర జ్ఞాపకాలను నెమరువేసుకునేలా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం మంచి సాంప్రదాయం అన్నారు. అనంతరం పూర్వపు ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డన్న, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు మొహిద్దీన్ మాట్లాడుతూ చిన్నప్పుడు చదివిన పాఠశాలను మరువకుండా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించి బడి రుణం తీర్చుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం గురువులు మల్లన్న, నరసింహారెడ్డిలను పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుటుంబ విశేషాలు పరిచయాలు ఏ స్థాయి నుంచి ఇప్పుడు ఏ స్థాయిలో ఉన్నారు అనే విశేషాలు మిత్రులతో పంచుకున్నారు. చివరగా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయుడు గౌస్‌మొద్దీన్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు భోజనవసతిని వైకాపా నాయకులు వెంకటరమణారెడ్డి, మల్లిఖార్జున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ వేదమూర్తిరెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్ రజిత, పలువురు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

చిట్వేలి, జనవరి 13 ప్రభాతవార్త



హిందువులకు అతి ప్రాముఖ్యత సంతరించుకున్న సంక్రాంతి పర్వదినాల్లో మండల ప్రజలందరూ నిబంధనలకు లోబడి శాంతి సామరస్యాలతో ఆనందోత్సాహాలతో పండుగను నిర్వహించుకోవాలని ఎస్ఐ సుభాష్‌చంద్ర తెలియపరిచారు. శనివారం తాను మాట్లాడుతూ సంక్రాంతి రోజున సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేయాలే తప్ప జూదం, కోడిపందాలు, త్రాగుడు, అల్లర్లు సృష్టించి నిబంధనలను అతిక్రమిస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన వీధుల్లో వాహన దారులు వాహనాలు ఇష్టాను రీతిలో నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

నందలూరు, జనవరి 13 ప్రభాతవార్త

నందలూరు మండలంలో రాజంపేట జనసేనపార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అలరించి రంగవల్లుల పోటీలు మన ఊరు మన ఆటలో వీర మహిళలు శనివారం నందలూరులో రంగవల్లుల పోటీలను రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తన, నందలూరు మండల జనసేనపార్టీ నాయకులు కొట్టే శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా రాజంపేట జనసేనపార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందలూరు మండల సౌమ్యనాథస్వామి దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన పోటీల్లో పలువురు వీర మహిళలు వేసిన రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం గెలుపొందిన వీరమహిళలకు రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ మొదటి బహుమతిగా గెలిచిన పసుపులేటి భారతికి గ్రైండర్, స్వప్నకు రెండో బహుమతి మిక్సీ, స్వాతీ 3వ బహుమతిగా గ్యాస్ స్టౌవ్, 4, 5, 6 స్థానాల్లో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే ఈ ముగ్గుల కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, పలువురు ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## కేలండర్ ఆవిష్కరణ

బద్వేలు రూరల్, జనవరి13(ప్రభాతవార్త ):



వార్త జాతీయ దినపత్రిక కేలండర్‌ను శనివారం అమ్మ డ్రైవింగ్ స్కూల్‌లో బొమ్మన ఫౌండేషన్ ఛైర్మన్, రాష్ట్ర బీజేపీ నాయకులు బొమ్మన సుబ్బరాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాయతీగా ప్రజలకు వార్తలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన వార్త దినపత్రిక జాతీయ స్థాయిలోనే కాక మరింత పేరొందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో వార్త స్టాఫ్ రిపోర్టర్ భూమిరెడ్డి వెంకటేష్, వల్లంకొండు వెంకటరమణ, ఆవులేటి శేఖర్ రాయల్, అమ్మడ్రైవింగ్ స్కూల్ కాలువ నాగరాజు, నిమ్మకాయల మహేశ్వర్‌రెడ్డి, గాజుల కుమార్, ముంతలరాము తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపునకు కలిసికట్టుగా పనిచేయాలి



పోరుమామిళ్ల, జనవరి13 (ప్రభాతవార్త ):

త్వరలో జరగబోయే ఎన్నికలలో వైసీపీ నాయకులు, కార్యకర్తలందరూ కలసికట్టుగా సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపునకు కృషిచేయాలని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వైసీపీ పార్టీ కారా ్యలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో లాగే రాబోయే ఎన్నికలలో పార్టీ నాయకులంతా తమ సహకారం అందించాలని, పార్టీ అన్నాక చిన్న చిన్న తప్పులు జరగడం సహజమేనని వాటినన్నింటిని సరిదిద్దుకుంటూ పార్టీ పటిష్టతకు కృషిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అలాగే కార్యకర్తలకు ఏవైనా సమస్యలున్నట్లయితే తన దృష్టికి తీసుకొస్తే వాటిని సానుకూలంగా పరిష్కరించేందుకు కృషిచేస్తా_నన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకానీయకుండా ప్రజలకు అందించిన పథకాలను వారికి మరోసారి వివరించి పార్టీ గెలుపునకు కృషిచేయాలని కోరారు. ఈకార్యకమ్రంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం

కళ్యాణోత్సవంలో పాల్గొన్న పలువురు భక్తులు

బద్వేలు రూరల్, జనవరి13(ప్రభాతవార్త ):



పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో శివయ్య, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా ఆలయ ప్రధాన అర్చకులు రమేష్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు భక్తులు కళ్యాణాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్య క్రమంలో ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్య లతో పాటు బ్రహ్మదేవుని యర్రంరెడ్డి, దాదాపీర్, శివారెడ్డి, జయరామిరెడ్డితో పాటు పలువురు భక్తులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. అలాగే సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మిగోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వ రస్వామి, అభయాంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు రకాల పూజలు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా అడ్వకేట్ పత్త నాగేంద్ర ప్రసాద్, తుమ్మలపెంట సుధాకర్, కనుమర్లపూటి మస్తాన్ రాజ కుటుంబ సభ్యులకు స్వామి వారి సన్నిధిలో పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు రమణ, కుప్పం సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

## రాజుపాళెం యస్ఐగా బాధ్యతలు చేపట్టిన తులసినాగప్రసాద్

రాజుపాళెం,జనవరి13,ప్రభాతవార్త.



రాజుపాళెం యస్ఐగా తులసినాగప్రసాద్ శనివారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ ఉన్న యస్ఐ రాజగోపాల్ బదిలీపై వెళ్ళటంతో ఆయన స్థానంలో చిన్నచౌక్ నుండి బదిలీపైన ఇక్కడకు తులసినాగప్రసాద్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినా,చట్టవ్యతిరేక చర్యలకు దిగినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## 11గ్రామాల ప్రజలకు సంక్రాంతి దర్శనం ఇవ్వనున్న వనిపెంట లక్ష్మీచెన్నకేశవస్వామి



మైదుకూరు రూరల్, జనవరి 13 ప్రభాతవార్త

కడప జిల్లా మైదుకూరు మండలంలోని వనిపెంట లోని మిట్టమానుపల్లి, బ్రహ్మంగారి మఠం, రోడ్డులో ఉన్న పురాతనమైన లక్ష్మి చెన్నకేశవ స్వామి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ఆరాధ్య దేవుడు ఆనవాయితీగా పూర్వం నుండి ఒనిపెంట, మిట్టమానుపల్లి, కేశవాపురం, పోతిరెడ్డిపల్లి, అక్కులాయపల్లి, విశ్వనాధపురం, గంగవరం, జంగంపల్లి, ఆదిరెడ్డిపల్లి, ఓబులాపురం, పప్పనపల్లి, గ్రామాల ప్రజలకు దర్శనమిచ్చి భక్తుల కష్టనష్టాలను ఆలకించి వారు కోరుకున్న కోరికలు తీరుస్తాడని భక్తుల నమ్మకం. అంతేకాకుండా లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆశీర్వాదాలతో గ్రామాల ప్రజల కష్టాలను నష్టాలను ఆలకించి పాడిపంట లో మళ్లీ సంక్రాంతి వరకు రైతులకు మేలు చేస్తారని రైతులకు నమ్మకం. సంక్రాంతి శోభ గ్రామాలలో వ్యవసాయ పొలాలలో పంటలు దిగుబడి వచ్చి పంట ఇంటికి చేరి అలిసిపోయిన రైతులకు సంక్రాంతి శోభ వారి కష్టాన్ని మరిచిపోయేలా అంగరంగ వైభవంగా భోగిమంటలతో, గొబ్బెమ్మలతో, గంగిరెద్దుల ఆటలతో, కొత్త అల్లుళ్ల మామగారి ఇండ్లకు రావడంతో ఆడపడుచు అల్లునితో పిల్లాపాపలతో ఎంతో ఆనందాల నడుమ వంట వార్పుతో కష్టాన్ని మరిచిపోయి మూడు రోజుల సంక్రాంతి పండుగ జరుపుకోవడం హిందూ ధర్మంలో ఆనవాయితీగా వస్తుంది. సంవత్సరంలో ఎన్ని పండగలు వచ్చినా సంక్రాంతి పెద్ద పండుగ తెస్తుంది. గ్రామాలలో పెద్ద ఎత్తున జరుపుకుంటారు. అంతేకాకుండా గ్రామంలో ప్రజలు అల్లుళ్ల గురించి పెద్ద చర్చలే చేస్తారు. వాళ్లని వారి పిల్లల ను చూసి అందరూ మురిసిపోతూ పిండి వంటలు మొదలుపెట్టి కనుమ పండుగ వరకు వడ్డించి పెట్టడంలో ఎంతో సంతోషపడతారు. ఆటపాటలతో స్వామివారి ఊరేగింపుతో కనుమ పండుగ రోజు ఇంటిల్లిపాది కొత్త గుడ్డలు ధరించి స్వామివారి వెంట కనుమ రోజు బయలుదేరుతారు. ఇప్పటికే మొదలైన సంక్రాంతి సందడి గ్రామాలలో చదువుకొని పట్టణంలో పెద్ద చదువులు మొదలుపెట్టి సిటీలలో ఉద్యోగం కోసం వెళ్లి స్థిర పడ్డవాళ్లు మళ్లీ సంక్రాంతి పండుగతో చిన్నప్పటినుండి జరిగిన సంఘటనలు గుర్తుపెట్టుకుని స్నేహితుల కోసం రైతు బిడ్డల కోసం మరుపురాని సంఘటనలు గుర్తుపెట్టుకొని గుర్తుతెచ్చుకొని గ్రామాల వైపు రావడానికి సిటీ నుండి బస్సులలో కార్లలో ఎంత బిజీగా ఉన్న, ఉద్యోగాలైన, పయనమై గ్రామాలు చేరడానికి ఇప్పటికే బయలుదేరి కదిలి వస్తున్నారు. వారి రాక కోసం కుటుంబ సభ్యులు వారికోసం పిండి వంటలు ప్రత్యేక మర్యాదలు చేయడానికి గ్రామాల ప్రజలు వ్యవసాయ రైతులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పట్టణంలోని కిరాణా షాపులు, బట్టల షాపులు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం రద్దీగా ఉన్నారు. ఏది ఏమైనా ఈ సంక్రాంతి ప్రజలందరికీ కొత్త ఉత్సాహాన్నిస్తూ పాడిపంటలు ఇంటికి చేరి అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటా

సంక్రాంతి కానుకగా దుస్తులు, సరుకులు అందించిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, జనవరి 13, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని పారిశుద్ధ్య కా ర్మికులు చేపట్టిన సమ్మెలో పాల్గొ న్న కొంతమంది తన మాటను విశ్వసించి ప్రజల కోసం విధుల్లోకి చేరిన మరియు కరోనా విపత్కర సమయంలోని పారిశుద్ధ్య కార్మికులకు ఎప్పటికి తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి భరోసా కల్పిం చారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో పారిశుద్ధ్య కార్మికులకు తన సొంత నిధులతో సంక్రాంతి కానుకగా కొత్త దుస్తులు పండుగ సరుకులు ఆయన అందజేశారు. ఈ సంధర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా హక్కుల కోసం నెలసరి జీతాల పెంపు కోసం పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి వారి డిమాండ్లను నెరవేరిస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం జగన్‌మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులపై ఎప్పటికి ప్రేమ,అభిమానంతోనే ఉందని మీ సమస్యలను సానుకూలంగా స్పందిస్తుందని విజ్ఞప్తి చేయగా తన మాటలను విశ్వసించి విధుల్లోకి చేరి పట్టణ పరిశుభ్రత కోసం కృషి చేసిన 87మంది కార్మికులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కరోనా విపత్తుల సమయంలో విధుల్లో చేరిన కార్మికులకు కూడ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమా జంలో పారిశుద్ధ్య కార్మికులకు సమానత్వంతో పాటు సామాజిక గౌరవం అంది వ్వాలన్నదే తన ఆకాంక్షగా తెలిపారు. త్వరలోనే పారిశుద్ధ్య కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించే ప్రణాళికతో మీ ముందుకు వస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు ఆయన చేతులమీదుగా సంక్రాంతి కానుకను అందజేశారు. ముందుగా కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులపై తమ కౌన్సిలర్లకు ఎంతో గౌరవభావం ఉందన్నారు. సమ్మె లో తమ నాయకులపై ఉచిత వ్యాఖ్యలతో కూడిన నినాదాలు చేయడం తమకు బాధ కలిగించిందని తెలిపారు. ప్రొద్దుటూరు చరిత్రలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పట్ల స్పందించిన ఘనత ఎమ్మెల్యే రాచమల్లుకు దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, రాష్ట్ర వైసిపి అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగేశారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వరికూటి ఓబుల్ రెడ్డి, పిట్టా బాలాజి, కమాల్‌బాష, వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, వైసిపి నాయకులు ఖాజ, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.